## ఘట్‌కేసర్‌లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు పాల్గొని కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, పీర్జాదిగూడ ఎ ంసీ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, గడ్డిఅన్నారం ఎఎంసీ డైరక్టర్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సగ్గు అనిత, ఉల్లి అంజనేయులు, రహబాన్, నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, దేవేందర్, రహీముద్దిన్, ఫారూఖ్, వీరేందర్‌యాదవ్, అబ్దుల్‌ఖయ్యూమ్, రఫియుద్దిన్, సురేశ్‌నాయక్, నరేశ్‌గౌడ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గం ఎన్నిక

**వికారాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం న ూతన కార్యవర్గాన్ని సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహ అధ్యక్షులు శ్యామ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గెజిటెడ్ అధికారుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా డీఎస్సీడీఓ ఎన్.మల్లేశం, ప్రధానకా ర్యదర్శిగా డీహెచ్ఎస్ఓ ఎం.ఏ సత్తర్ ఎనికైనట్టు సం ఘం ఎన్నికల అధికారి శ్రీరామ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు కోటాజి, దీపారెడ్డి, శిరీష, రామరావు, జిల్లా అధికారులు కమలాకర్ రెడ్డి, కృష్ణవేణి, జ్ఞానేశ్వర్, ఉపేందర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న నాయకులు

# గ్రామీణ రోడ్ల దుస్థితి మారేనా..?

**-పూర్తికాని గ్రామీణ రహదారుల పనులు**
**-కంకర రోడ్లపై ప్రయాణికుల ఇబ్బందులు**
**పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు**

**ధారూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల రోడ్లు అధ్వానంగా తయారు కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 12 నెలలు గడుస్తున్నా రోడ్ల దుస్థితి ఏ మాత్రం మారడం లేదని, రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్లఏర్పాటు కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా వాస్తవంగా మాత్రం గ్రామీణ రోడ్లలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మోమిన్ కుర్దు నుంచి రాజపూర్ వెళ్లే రోడ్డు..మోమిన్ కుర్దు నుంచి వయ రాజపూర్ మీదుగా పరిగి వెళ్లే రహదారిలో రెండు కిలోమీటర్ల దూరం బిట్టి రోడ్డు నిర్మాణం కోసం రూ.91 లక్షలు మంజూరు అయ్యాయి. పనులు చేపట్టిన గుత్తేదారు రోడ్డు తవ్వి కంకర వేసి వదిలేశారు. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు అనునిత్యం కంకర రోడ్డులో ఇబ్బందుల పడుతున్నారు. రోడ్డు పనులు ప్రారంభించి 14 నెలలైనా 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్నట్టు మారింది.

**ధారూర్ స్టేషన్ నుంచి అంపల్లి చౌరస్తా వరకు రోడ్డు..**

మండల కేంద్రంలో నుంచి దోర్నాల మీదుగా అంపల్లి, గురుదొట్ల, నాగారం, మోమిన్ కలాన్, కుమ్మరిపల్లి, యాలాల్ మండల పరిధిలోని రస్నాం పగిడియన్ తదితర



రాజాపూర్ వెళ్లే రోడ్డు పరిస్థితి

గ్రామాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి కావడంతో కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై ఆటోలు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు ఎన్నో ప్రమాదాలకు గురయ్యారు. పక్కల ుండి చెట్ల పొదలు రోడ్డుపైకి రావడం వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది.

**కుక్కింద నుంచి నర్సాపూర్ వయా గడ్డమీది గంగారం రోడ్డు పరిస్థితి..**

కుక్కింద గ్రామం నుంచి నర్సాపూర్ మీదుగా, గడ్డమీది గంగారం వెళ్లే రోడ్డు అద్వానంగా మారిందని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాలకు వెళ్లే రోడ్లకు ఎప్పుడు మోక్షం కలుగుతుందో అని ప్రజలు



కంకర వేసి వదిలేసిన నర్సాపూర్ రోడ్డు

ఆందోళన చెందుతున్నారు.

**అల్లిపూర్ గేటునుంచి అల్లిపూర్ గ్రామంలో వెళ్లే రోడ్డు..**

మండల పరిధిలోని అల్లిపూర్ గేటు నుంచి అల్లిపూర్ గ్రామంలో వెళ్లే రోడ్డు ప ులు గత నెలల క్రితం ప్రారంభించి రోడ్డుపై కంకర వేసి వదిలేశారు. పక్కలకు మట్టి కుప్పలు వేసి వదిలేశారు. రాత్రి సమయం వాహనదారులు గమనించకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు స్థానికులు వాపోతున్నారు.

**నామమాత్రంగా రోడ్లకు మరమ్మతులు..**

మండలంలోని పలుచోట్ల రహదారులు గుంతలమయంగా ఉన్నాయి. ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు ప్యాచ్ వర్క్ ప ులు చేపట్టింది. అయితే ఈ పనులు నామమాత్రంగానే జరిగాయి. మండలంలోని దోర్నాల ుంచి ఆంపల్లి చౌరస్తా వెళ్లే రోడ్డులలో ప్యాచ్ వర్క్‌లు చేపట్టారు. అయితే వేసిన ప్యాచింగ్ నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో నిర్మించిన రెండో రోజే గుంతలు ఏర్పడ్డాయని స్థానికులు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది ఇలా ఉండగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం బీటీ రోడ్లు వేస్తామని ఉత్తర్వులు జారీ చేసినా ప ుల ు మాత్రం కొన్ని చోట్లనే ప్రారంభమయ్యాయి. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఈ ప్రభుత్వంలోనైనా గ్రామీణ రోడ్ల సమస్య ు పరిష్కరించాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మరి అధికారులు ప్రజా ప్రతినిధులు ఏం చేస్తారు చూడాలి.

**రాజాపూర్ రోడ్డు త్వరలో పూర్తి చేయాలి**

రాజాపూర్ మాజీ ఉపసర్పంచ్ తాజుద్దీన్ బీటీ రోడ్డు తొలగించారు. కంకర వేసి వదిలేశారు. రోడ్డు వేయకుండా కాలయాపన చేస్తున్నారు. నాగారం, కుమ్మరి పల్లి, పిసిఎం తండా, మైలారం తదితర గ్రామాలలో పరిగి వెళ్లాలంటే రాజాపూర్ మీదుగానే వెళ్లాలి. కంకర తేలిన దారిలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పట్టించుకోని త్వరలో రోడ్డు పనులు పూర్తి చేయాలి

**రోడ్లు బాగు చేయించాలి**

**గడ్డ మీది గంగారం మాజీ సర్పంచ్ అమరేందర్**

గుంతల రోడ్లతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నికలకు ముందు రోడ్డు వేస్తామని చెప్పినా నేటికీ రోడ్డు బాగు చేయలేదు. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు సైతం దెబ్బతింటున్నాయి. విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి సైతం ఇబ్బంది అవుతుంది. మండలంలో సుమారు అన్ని గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా పాడయ్యాయి. ఉన్నతాధికారులు స్పందించి రోడ్లు బాగు చేయించాలి.



ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యానాయక్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్‌లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (118) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించడం జరిగిందని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సి ందిగా అధికారులకు సూచించారు. ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించిన డిఆర్ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి,పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 9, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 76ధరఖాస్తులు అందినట్లు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డిఆర్ఓ హరిప్రియ ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగ డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ ప్రజల నుంచి ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపి వినతులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ధరఖాస్తులను ఆన్‌లైన్ ఫోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రజావాణి ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థినికి తీవ్ర గాయాలు

**గుట్టు చప్పుడు కాకుండా హైదరాబాద్ ఆసుపత్రికి తరలింపు**
**మెరుగైన వైద్యం అందించాలని ఏఐఎస్ఎఫ్ నేతల డిమాండ్**
**హాజీపల్లి రోడ్డు గురుకుల హాస్టల్ సంఘటన**



పూజను పరామర్శిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 9 (ప్రభాతవార్త) :** విద్యాబుద్ధులు నేర్పి గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని కోటి ఆశలతో కలలు కంటున్న తల్లిదండ్రులకు అడియాశలే మిగిలాయని ఓ విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని గిరిజన ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో గత శుక్రవారం రాత్రి 11:30 గంటల సమయంలో రెండవ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలపాలైన ఘటన హాజీపల్లి రోడ్డు గిరిజన ప్రభుత్వ బాలికల కళాశాలలో చోటుచేసుకుది. యాజమాన్యం ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ ఇంచార్జి ఆకాష్ నాయక్ తదితరులు హాస్టల్‌ను సందర్శించడంతో ఈ విషయం బయటకు వచ్చింది. గిరిజన ప్రభుత్వ బాలికల కళాశాల డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న పూజ అనే విద్యార్థిని రెండవ అంతస్తు నుండి పడిందని తోటి విద్యార్థులు పేర్కొన్నారు. గాయాల పాలైన విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో తల్లిదండ్రులు వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రెండు కాళ్లు, వెన్నుముక విరిగిందని వైద్యులు నిర్ధారించారు. సర్జరీకి దాదాపు 8 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పేదరికం వెంటాడుతుండడంతో గత్యంతరం లేక ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్య వైఖరితోనే తమ కూతురుకి ఈ పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. హాస్టల్ నిర్వాహకులు తమకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావడం లేదని చౌదరిగూడ మండలం ముష్టిపల్లి తండా తల్లిదండ్రులు బుజ్జి, బాబ్యా, విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించి పూజకు మెరుగైన వైద్యం అందించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.



కలెక్టర్ కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్రశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ) కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** సమగ్రశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ) కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత కల్పించాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, వారిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ ఆర్ పాలసీ, సమాన పనికి సమాన వేతనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు చేయాలని అదేవిదంగా అన్ని పోస్టులకు కచ్చితమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నేటి నుండి సమగ్రశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ) కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రంగారెడ్డి జిల్లా కార్యాలయం ఎదుట నిరవదిక సమ్మె నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యండి అబ్దుల్ అజీజ్, మహిళా అధ్యక్షురాలు శ్రీలతా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత, గౌరవ అధ్యక్షులు బుచ్చప్ప, సభ్యులు తదితరులున్నారు.

## బంగారు ఆభరణాల దొంగ అరెస్ట్




**షాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** బంధువుల ఇంటి వద్ద దింపుతానని చెప్పి మహిళా నుండి బంగారు ఆభరణాలు దొంగిలించిన వ్యక్తిని షాబాద్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం రిమాండుకు తరలించారు. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు.... కొందుర్గు మండలం చిన్నఎల్కిచర్ల గ్రామానికి చెందిన కావలి లక్ష్మి అదే గ్రామస్థుడు కుశలయ్యలు బస్టాప్ వద్ద ఈనెల 4వ తేదీన ఉన్నారు. ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన జక్కుల శివలింగం తన మోటార్ సైకిల్(ఏపీ28ఏకే7371)పై ఇద్దరినీ ఎక్కించుకున్నాడు. కుశలయ్య మార్గమధ్యలో కంపెనీ వద్ద బైక్ నుండి దిగిపోయాడు. షాబాద్ మండలం ముద్దెంగూడలో బంధువుల వద్దకు వెళ్తున్న లక్ష్మికి తాను అటే వెళ్తున్నానని మాయమాటలు చెప్పి శివలింగం ఆమెను బైక్‌పై తీసుకుని వచ్చి, షాబాద్ సమీపంలో ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని పారిపోయాడు. ఈనెల 5న బాధితురాలు లక్ష్మి షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తులో భాగంగా పోలీసులు నింధితుని అదుపులోకి తీసుకుని బైక్, మొబైల్ ఫోన్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. త్వరగా కేసును చేధించిన ఎస్సై సతీష్‌కుమార్, డీఐ రమేష్ నాయుడులను సీఐ కాంతారెడ్డి అభినందించారు.

### మేడ్చల్ జిల్లా ఉత్తమ ప్రోగ్రామ్ అధికారిగా డాక్టర్ శ్రీదేవి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 9, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా ఉత్తమ కార్యక్రమాధికారిగ జిల్లా ప్రోగ్రామ్స్ అధికారి డాక్టర్ శ్రీదేవి ఎంపిక కావటంతో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథస్వామి ఆమెను అభినందించి సన్మానించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో సిద్దార్థ వేదికలో ఆమెను సన్మానించి అభినందించారు. అయితే దీనికి ముందుగా రాష్ట్ర టిబి శిక్షణ ప్రదర్శన కేంద్రం ఎర్రగడ్డ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి ఉత్తమ ప్రోగ్రామ్ అధికారిగ ఎంపిక కావటం జరిగిందన్నారు. ఎన్‌టిఇపి, ఎన్‌విబిడిసిఆర్ ఆమెను ఆయన అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొని ఆమెను అభినందించారు.

## నేడు ఘట్‌కేసర్‌కు మంత్రి శ్రీధర్‌బాబు రాక

**ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విచ్చేస్తున్నారని ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండాపూర్‌లో నిర్మించిన ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాలను మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్నారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

# ఆక్రమణల తొలగింపులో తీవ్ర ఉద్రిక్తత

**వత్తిడిలు ఉన్నా పూర్తిగా తొలగించిన అధికారులు**
**వివేకానంద విగ్రహం వద్ద దారి మళ్లింపు**

**మేడ్చల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మేడ్చల్ తుమ్మ చెరువు నుండి వివేకానంద విగ్రహం వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న అంతర్గత భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కారణంగా సోమవారం పట్టణంలో దారి మళ్లింపు కార్యక్రమాన్ని చేపట్టారు. వివేకానంద విగ్రహం నుండి రైల్వే స్టేషన్‌కు వేళ్లే దారిలో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ పూర్తి రద్దీగా ట్రాఫిక్ నిండి ఉంటుంది. కాగా ఈ రోడ్డులో రోడ్డు మద్య నుండి భారీ భూగర్భ డ్రైనేజీ తీయడానికి గాను ఇటీవలే ప్రభుత్వ ఛీప్ విప్ మహేందర్‌రెడ్డితో ఎమ్మెల్యే మల్లారెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు శంఖుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డితో పాటు చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి సర్వే నిర్వహించి వివేకానంద విగ్రహం నుండి వెళ్లే రోడ్డు కాకుండా వివేకానంద విగ్రహం నుండి మార్కెట్ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం నుండి వేళ్లే స్టేషన్ రోడ్డు గుండా వెళ్లేందుకు గాను దారి మళ్లింపుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా మార్కెట్ రోడ్డులో గత ఎంతో కాలంగా దుకాణాల ముందు షెడ్లు, రోడ్డుపై తోపుడు బండ్లను ఏర్పాటు చేసుకుని ట్రాఫిక్‌కు అంతరాయం చేస్తున్నారు. సోమవారం అధికారుల ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. అందులో భాగంగా వివేకానంద విగ్రహం నుండి మార్కెట్ రోడ్డులో తొలగిస్తున్న సమయంలో అక్రమణదారులు పెద్ద ఎత్తున అక్కడకు వచ్చి అడ్డుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అధికారులు మాత్రం తమ పట్టు విడువకుండా ఎక్కడి కక్కడ అక్రమ నిర్మాణాలను తొలగించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తొలగించే క్రమంలో కౌన్సిలర్లు శివకుమార్, మరో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి తమ



మేడ్చల్ పట్టణంలో అక్రమణలను తొలగిస్తున్న అధికారులు

నిర్మాణాల వద్ద నానా హంగామా సృష్టించారు. టీపీఓ రాధాకృష్ణారెడ్డితో పాటు ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్‌తో వాగ్వివాదానికి దిగారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అప్పటికప్పుడే నిర్మాణాలను తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీంతో కాసేపు అక్కడ జనాలు గుమిగూడటంతో ఉద్రిక్తంగా మారింది. కాని పోలీసుల సహాయంతో ఎవరికి తలొగ్గకుండా అధికారులు అక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పూర్తి చేసినప్పటికిని కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డికి చెందిన నిర్మాణాలను కొద్దిగా తొలగించి ఎక్కువ మొత్తంలో వదిలివేయడంతో స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డి స్వయాన మున్సిపల్ చైర్ పర్సన్‌కు మరిది కావడంతో కావాలని అతని అక్రమణలను తొలగించలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందరి లాగానె కౌన్సిలర్‌కు చెందిన కట్టడాలు కూడ కూల్చివేయాలని లేదంటే తాము మంగళవారం ఆందోళన చేపడుతామని పలువురు హెచ్చరించారు. కాగా అధికారులు అక్రమణలను తాత్కాలికంగా తొలగింపు కాకుండా ఎప్పటికి ఇదే విదంగా రోడ్డు మార్గం అక్రమణలకు గురికాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఫతేపూర్ బ్రిడ్జిని పరిశీలించిన ఎసిపి

**శంకర్ పల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** శంకర్ పల్లిలోని ఫతేపూర్ బ్రిడ్జిని సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా నిలిచిపోయిన బ్రిడ్జి పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫతేపూర్ బ్రిడ్జి వద్ద నిలిచిపోయిన రోడ్డు పనులతోపాటు అండర్ బ్రిడ్జి వద్ద వర్షం పడ్డప్పుడు నీటి నిల్వ గురించి పరిశీలించి ఆర్ అండ్ బి దీని శ్రీ రమేష్ తో మాట్లాడారు. పెండింగ్ వర్క్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ట్రాఫిక్ తరఫున కావాల్సిన పర్మిషన్, సహకారాన్ని అందిస్తామన్నారు. బ్రిడ్జి కింద నిలిచిపోయిన నీళ్ల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానికి శాశ్వత పరిష్కారం చేయాలని సూచించడం జరిగింది తాత్కాలికంగా జెసిబి సాయంతో నిలిచిన నీటిని తీసి వేయించడం జరిగింది, దానికి వారు స్పందిస్తూ కాంట్రాక్టర్ జాతకం వల్లనే పనులు ఆలస్యం జరుగుతుందని పనులను త్వరలో చేస్తామని చెప్పడం జరిగిందిఈ కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



బ్రిడ్జిని పరిశీలించిన ఏసీపీ తదితర అధికారులు

# తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలుయాదవ్**

**శామీర్‌పేట, డిసెంబరు 9, ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళను సాకారం చేసిన ఎఐసిసి నాయకురాలు సోనియాగాంధీ అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పేర్కొన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో సోనియాగాంధీ పుట్టిన రోజును పురస్కరించుకుని చిత్రపటానికి ఎంసిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచు వెంకట రమణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగ మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ 60ఏళ్ల పాటు తొలి,మలిదశల ఉద్యమాలతో స్పందించిన ఎఐసిసి నాయకురాలు సోనియాగాంధీ కేంద్రంలో యుపిఏ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర కార్యచరణకు డిసెంబరు 9వ తేదీన శ్రీకారం చుట్టిందని చారిత్రాత్మకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల మాజీ వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక మాజీ ఉపసర్పంచు వెంకట రమణరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోనె మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గోనె హనుమంతరెడ్డి, బి.వెంకటేశ, అనంతరెడ్డి, మాజీ సర్పంచులు డి.వెంకటేశ, పి.బాలనర్సింహ్మా, మండల కాంగ్రెస్ నాయకులు బి.జగన్నాథం, రాజేంద్రప్రసాద్, జె.నర్సింలు, వేణుగోపాల్‌రావు, సింగం కృష్ణ, శశిధర్‌రెడ్డి, యూసుఫ్, ఎన్.విష్ణుగౌడ్, వంగ లక్ష్మారెడ్డి, పి.జైపాల్‌రెడ్డి, యాదగిరి, నవీన్‌చారి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బలరాంరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లో ఏఐసిసి నాయకురాలు సోనియాగాంధీ పుట్టిన రోజును పురస్కరించుకుని చిత్రపటానికి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపిటిసి సభ్యులు సరసం అశోక్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఎ.భాస్కర్‌గౌడ్, ఎస్.జస్వంత్‌రెడ్డి, జి.నర్సింగ్, తుంకి స్వామి, తుంకి లక్ష్మయ్య, కె.నర్సింహ్మా, ఎండి సల్మాన్ పాల్గొన్నారు. తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో ఏఐసిసి నాయకురాలు సోనియాగాంధీ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోనె మహేందర్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ ఉపాధ్యక్షులు వి.మురళిగౌడ్, చీరాల యాదగిరి, ఎస్ వేణుగోపాల్‌రెడ్డి, టి.మురళిగౌడ్, రవీందర్‌గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మేడ్చల్ నర్సింలుయాదవ్, వెంకటరమణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,పలువురు నాయకులు



## నందిగామలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**నందిగామ డిసెంబర్ 9 ప్రభాతవార్త** త్యాగధనుల కుటుంబం నుండి వచ్చిన ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర మిచ్చిన దేవ తగా పలువురు కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. సోనియా జన్మదినాన్ని పురస్కరించుకొని నందిగామ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహులు ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏఎంసి వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, ఉమ్మడి మండలాల మాజీ అధ్యక్షుడు ఎం శివశంకర్ గౌడ్, కొందుర్గు పిఎసిఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, జిల్లెల్ల రామ్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు చాకలి నరసింహులు, మల్లేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటాచారి,ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ దేపల్లె కుమార్ గౌడ్,కాంగ్రెస్ నేతలు పి రఘు, జిల్లెల్ల బాల్ రెడ్డి, ఎదిరే శ్రీకాంత్ గౌడ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, డైరెక్టర్ రూప్ సింగ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు, బుయ్యని వీరేందర్, బొమ్మగల్ల నరసింహులు, గుం డాల వేణుగోపాల్, మంకాల శ్రీశైలం, ప్రభయ్య, లింగం, శ్యాముల య్య, సుక్యానాయక్ ,శివగల్ల సుమన్, మహేష్, నీరటి రవీందర్, తడకల జంగయ్య, అబ్దుల్ గని,బుగ్గ శ్రవణ్, బండారి రాజు ముదిరా జ్, జాంగారి రాములు తదితరులు ఉన్నారు. ఫోటో రైట్ అప్: నందిగా మలో సోనియాగాంధీ జన్మదినాన్ని జరుపుకుంటున్న నాయకులు.

## ఎమ్మెల్యే శంకరన్నకు అభినందనలు

**జన రంజక పాలనపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం**



ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ శ్రేణులు

**నందిగామ, డిసెంబర్ 9 ప్రభాతవార్త** జనసేవకుడిగా.. ప్రజా సం క్షేమంలో శ్రామికుడిగా అందరి సహకారంతో ప్రతిపక్ష నాయకుల విమ ర్శలను సహిస్తూ, విద్వేషాలను ఎదిరిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెర వేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లప ల్లి శంకర్ ఏడాది పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సోమవా రం నందిగామ మండల కాంగ్రెస్ నేతలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ, నియోజకవర్గం లో ప్రజలందరినీ భాగస్వాములు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా, అస్తమే దేశానికి అభయాస్తంగా భావించి, సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సర్కార్ కనుసైగల్లో పనిచేస్తూ షాద్నగర్ నియోజక వర్గంలో ప్రగతి పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నేత జిల్లెల్ల రామ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి,దేపల్లె కుమార్ గౌడ్,పిట్టల రాములు,శ్రీకాంత్ గౌడ్, సి,కృష్ణ, ప్రబ్బయ్య,నర్సింలు, అన్వర్ ఉన్నారు.

## చేతి కందిన వరి ధాన్యం.. వర్షార్పణం

**కన్నీళ్లు మిగిల్చిన అకాల వర్షం రూ.1 లక్ష పైగా రైతుకు నష్టం**

**నందిగామ డిసెంబర్ 9 ప్రభాతవార్త** ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన వరి ధాన్యం చేతికందాక అకాలవర్షం అపార నష్టాన్ని కలిగించింది. నందిగామ మండల కేంద్రానికి చెందిన రైతు శివగళ్ళ సుమన్ తన రెండు ఎకరాల్లో పండిన వరి ధాన్యాన్ని తెచ్చి ఎండకు ఆరబోశారు. ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం నీళ్లల్లో కొట్టుకుపోయి నష్టం కలిగించిందని సుమన్ కన్నీటి పర్యంతమయ్యారు. నానిన వరి ధాన్యం తెల్లారేసరికి మొలకలు వచ్చాయని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తన ను ఆదుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను, అధికారులను మొరపెట్టు కుంటున్నారు.

## అంగన్‌వాడి కేంద్రం నుంచి పౌష్టికాహారాన్ని పొందాలి

**శామీర్‌పేట, డిసెంబరు 9, ప్రభాతవార్త**

అంగన్‌వాడి కేంద్రాల నుంచి అందే పౌష్టికాహారాన్ని గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లలు పొంది సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శారద సూచించారు. సోమవారం శామీర్‌పేట మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రం–3లో ప్రజాపాలన సంబరాలను పురస్కరించుకుని విలేజ్, హెల్త్, శానిటేషన్, న్యూట్రీషన్ డే ను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ గర్భిణీస్త్రీల, బాలింతల, పిల్లల కోసం అంగన్‌వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారంను పొందాలని వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గర్భిణీలు, చిన్నారి పిల్లలు ఆరోగ్యంగ ఉండటానికి పౌష్టికాహారం తల్లులు తీసుకోవాలని సూచిం చారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, హెల్త్ పిహెచ్ఎన్ విజ యకుమారి, అంగన్‌వాడి టీచర్లు నిర్మల, శకుంతల, రమాదేవి, పా వని, భవాని, ఆషాలు, గర్భిణీస్త్రీలు, బాలింతలు, తల్లు లు, కిషోరబా లికలు పాల్గొన్నారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు ఆరు నెలలు నిండిన వారికి అన్నప్రసాన కార్యక్రమాన్ని వారు నిర్వహిం చారు.

## షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**-ఎంఐఎం తాలూకా అధ్యక్షులు గుల్షన్**



శిథిలావస్థకు చేరుకున్న షాదీఖాన

**కొడంగల్,డిసెంబర్ 9ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలో శిథిలావస్థకు చేరుకున్న షాదీఖానా పునఃనిర్మా ణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరి చేయాలని ఎంఐఎం పార్టీ టతాలూకా అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో శిథిలావస్థలో ఉన్న షాదీఖానాను నూతనంగా నిర్మించాలని ఎంఐఎం పార్టీ అద్వర్యంలో పలుమార్లు ధర్నాలు,నిరసనలు తెలిపి అధికారులు,ప్రజాప్రతినిధులకు తెలిపినా పట్టించచుకోవడం లేదని వాపోయారు.రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలను చిన్న చూపు చేడడం సరైంది కాదన్నారు.ఇటీవలే కడా అధికారి షాదీఖానాను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నిధులు మంజూరీ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని,కానీ నేటివరకు ప్రభుత్వం షాదీఖానా గురిఇంచి పట్టించుకోక పోవడం విచారకరమన్నారు.ప్రభుత్వాలు మైనార్టీలను కేవలం ఓటు బాబ్యాంకుగానే వాడుకుంటున్నాయని,అధికార పార్టీలో కొనసాగుతున్న మైనార్టీ నాయకులు కేవలం ఫోటోలకు ఫోజుల్విడం తప్ప మైనార్టీల సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటికైనా నూతన షాదీఖానా నిర్మాణనానికి ప్రభుత్వం నిధులు మంజూరి చేసి భవన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

**రూ.74కోట్లు సేకరించిన భారతీయ డిప్‌టెక్ రోబోటిక్స్**

భారతీయ డిప్‌టెక్ రోబోటెక్ కంపెనీ సిన్ఎల్ఆర్ పేవ్‌స్టోన్ అతెరా వెం చర్ పార్టనర్స్ గతంలో ఇన్వెంటస్ ఇండియాల నేతృత్వంలో సిరీస్ ఫండింగ్‌లో భాగంగా రూ.74 కోట్లు సేకరించింది.

# వీరేందరుడా ఇక సెలవు

**పోరాటాల బిడ్డ తాండ్ర వీరేందర్‌రెడ్డి కి కన్నీటి వీడ్కోలు**

**షాద్‌నగర్, డిసెంబరు 9 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ గడ్డపై పోరాటాల బిడ్డగా పేరు గడించి రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక నూతన ఒరవడిని సృష్టించుకుని ఒవైపు న్యాయరంగం మరోవైపు రాజకీయ రంగాలతో పాటు తెలంగాణ ఉద్యమకారుడిగా, నియోజకవర్గంలో ప్రశ్నించే గొంతుగా అందరి మన్ననలను పొందిన షాద్‌నగర్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర వీరేందర్ రెడ్డికి జనాలు అంతిక కన్నీటి వీడ్కోలు పలికారు. కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామానికి చెందిన తాండ్ర వీరేందర్ రెడ్డి తెలుగుదేశం, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తనవంతు సేవలు అందించారు. మరోవైపు న్యాయంగా సేవలు అందిస్తూ ఎన్నో పర్యాయాలు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా ఎన్నికయ్యారు. నికార్సయిన నేతగా పేరు గడించిన విషయం విధితమే.

**షాద్‌నగర్ రాజకీయ చరిత్రలో వీరేందర్ రెడ్డి పేరు సుస్థిరం - ఎమ్మెల్యే శంకర్**

షాద్‌నగర్ నియోజకవర్గ రాజకీయ చరిత్రలో తాండ్ర వీరేందర్‌రెడ్డి ప్రస్థానం చిరకాలం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. వీరేందర్ రెడ్డి అంతిమ సంస్కారాల సందర్భంగా హాజరై ఆయన పార్థివదేహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. వీరేందర్‌రెడ్డి మరణం ఎంతో బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుమారుడు శ్రావణ్ రెడ్డి, విశాల దంపతులకు తన సానుభూతి తెలియజేశారు. తనలాం టి వారికి వీరేందర్ రెడ్డి లాంటి వారు ఎంతో ఆదర్శమని అన్నారు. ముక్కు సూటి తత్వంతో నియోజకవర్గంలో తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ సొంతం చేసుకున్నారని అన్నారు. నేటి రాజకీయాలు వీరేందరన రెడ్డి అంటే తెలియని వారు ఎవరూ లేరని, అలాంటి ప్రముఖ వ్యక్తి చేసిన సేవలు ఎల్లవేళలా గుర్తుండిపోతాయని అన్నారు. ముఖ్యంగా రైతుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని, అంది ఎంతో మందికి నిదర్శనమని అన్నారు.

**వీరేందర్ రెడ్డి మృతి బాధాకరం - మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి**

వీరేందర్ రెడ్డి మృతి ఎంతో బాధాకరమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. వీరేందర్ రెడ్డి అంత్యక్రియలలో ప్రతాప్ రెడ్డి పాల్గొని ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. నియోజకవర్గంలో వీరేందరన రెడ్డి లాంటి ముక్కుసూటి మనస్తత్వం గల నాయకులు ఎవరూ లేరని, ఆయన తన అభిప్రాయాన్ని చెప్పారు. ఎంతో నిజాయితీగా, ఎలాంటి ఆడంబరాలు లేకుండా జీవితాన్ని గడిపారని, వీరేందర్ రెడ్డి ఒక దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడని కొనియాడారు. నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు



వీరేందర్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

చిరస్థాయిగా గుర్తుండిపోతాయన్నారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కృష్ణారెడ్డి, రఘు నాయక్, తిరుపతి రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, వీరేశంలతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, బీఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

**కేశంపేటలో..**

**కేశంపేట డిసెంబర్ 9 ప్రభాత వార్త** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన తాండ్ర వీరేందర్ రెడ్డి మృతి బాధాకరమని చరిత్రలో తాండ్ర వీరేందర్ రెడ్డి ప్రస్థానం చిరకాలం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. వీరేందర్ రెడ్డి అంతిమ సంస్కారాల సందర్భంగా హాజరై ఆయన పార్థివ దేహానికి పూలతో ఘన నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు శ్రవణ్ రెడ్డి విశాల దంపతులకు తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వీరేందర్ రెడ్డి అంతక్రియ ల్లో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, అంజయ్య యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం, రావుల పెంటయ్య ముదిరాజ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

## నషాముక్త భారత్.. ప్లాస్టిక్ రహిత సమాజం

**హాజరైన వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ నేతలు**

**పాల్గొన్న పట్టణ సీఐ విజయ్‌కుమార్, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్**

**షాద్‌నగర్, డిసెంబరు 9 (ప్రభాతవార్త) :** విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నశాముక్త భారత్, ప్లాస్టిక్ నిషేద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ సుశీల, విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవా ప్రముఖ్ బండారు రమేష్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సేవా ప్రముఖ్ శివశంకర్, ఆర్ఎస్ఎస్ కమలాకర్, బజరంగ్‌దళ్ విభాగ్ సంయోజక్ గూడెం రమేష్, జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తు పానీయాలకు, ధూమపానాలకు ఎలాంటి చెడు అలవాట్లకు అలవాటు కాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. సీఐ విజయ్ కుమార్ పలు ఆసక్తికర విషయాలు వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలని సూచించారు. అలాగే సమాజ అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు సూచించారు. ట్రాఫిక్ సీఐ వాహనాలకు సంబంధించిన పలు నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో విజేత, విశ్వభారతి, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల విద్యార్థులు, విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి బాలబ్రహ్మచారి, ఆకుల మల్లికార్జున్, బజరంగ్‌దళ్ ప్రఖండ సంయోజక్ రోలు గిరి, పట్టణ అధ్యక్షుడు ఎముల సందీప్ కుమార్, ప్రధాక ర్యాదర్శి రుషికేష్, వినయ్, కుర్వగడ్డ భాను, దిలీప్, సురేష్, పవన్, చరణ్, జానంపేట చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమనేస్తానికి కన్నీటి వీడ్కోలు

**వీరేందర్‌రెడ్డి పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



వీరేందర్ రెడ్డి పాడె మోస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, డిసెంబరు 9 (ప్రభాతవార్త) :** ఒకే మండలంలో పుట్టి పెరిగిన ఇద్దరూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలతో ముందడుగు వేశారు. కలిసికట్టుగా తెలంగాణ ఉద్యమాన్ని ఈ నియోజకవర్గంలో ఉధృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఇద్దరు నేస్తాలలో ఒకరైన న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి కన్నుమూశారు. తన స్నేహితుని మరణంతో మరో ఉద్యమకారుడైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కన్నీటి పర్యంతమయ్యారు. తనతో పాటు ఉద్యమానికి ఊపిరి పోసిన స్నేహితుని మరణాన్ని జీర్ణించుకోలేకపోయారు. సోమవారం జరిగిన ఆయన అంతిమయాత్రలో పాడెను మోసి తన చిరకాల మిత్రునికి వీడ్కోలు పలికారు. కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో కనిపించిన దృశ్యమిది. షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రముఖ న్యాయవాదిగా, మొదటి నోటరీగా ఎంతోమంది ప్రజలకు న్యాయ పరమైన సేవలను అందించి తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి తాండ్ర వీరేందరన రెడ్డి అని ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ కొనియాడారు. నా చిన్నతతనం నుంచి మంచి మిత్రుడు అని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రజలలో చైతన్యం తేవడంతో ఆయన కూడా కృషి చేశారన్నారు. మంచి మిత్రుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తాండ్ర వీరేందర్ రెడ్డి అంతిమయాత్రలో నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులు, న్యాయవాదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల నూతన కార్యవర్గం

**కొడంగల్ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** పాత పెన్షన్ సాధన కోసం వికారాబాద్ జిల్లా ఇన్చార్జి చంద్రకాంత్ ఆధ్వర్యంలో టీఎస్ సిపిఎస్ ఈయు కొడంగల్ మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్య క్షులుగా వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, ఉపాధ్యక్షులు సేవ్య నాయక్, కోశాధికారి రాజకు మార్, అసోసియేట్ అధ్యక్షులు అశోక్, రామకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర సాహిత్య సభ్యులు మురహరినాథ్, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్య దర్శి దినేష్ సింగ్. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్. చరణ్. రాజ్ కుమార్. రాజు. మోనిక. అనసూజ పాల్గొన్నారు.

## మహిళలపై దాడి ప్రభుత్వ దాడే : ఎమ్మెల్యే

**నర్సాపూర్, డిసెంబరు 9, ప్రభాతవార్త :** మహిళలపై పోలీసులు దాడి చేయడం ప్రభుత్వం చేసిన దాడియేనని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. ఆశ వర్కర్లు డిమాండ్ల సాధనకు ధర్నా చేస్తుంటే పోలీసులచే దాడి చేయించడం దారుణమన్నారు. మహిళలపై మగపోలీసులతో దాడి చేయడమే కాకుండా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా దాడి లో స్పృహకోల్పోయిన ఆశానాయకురాలు సంతోషిని వెంటనే మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.



## సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం అందజేత

**శంషాబాద్. డిసెంబర్ 9. ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని ముచ్చిం తల గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్థానిక మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య విరాళాన్ని అందజేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశించినందున తమ గ్రామంలో కెమెరాల ఏర్పాటుకు అవసరమైన నిధులను బీర్ల పెంటయ్య స్థానిక శంషాబాద్ పోలీసులకు అందజేశారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామస్తుల ఆస్తులకు మానప్రాణాలకు రక్షణ పెరుగుతుందని పెంటయ్య భావించారు . ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని ఆయన అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామంలోనికి కొత్త వ్యక్తులు వస్తున్న విషయం గుర్తుతె లియని అదంతాకులు వచ్చే విషయాన్ని పసిగట్టడానికి వీలు ఉంటుందని అన్నారు. సీసీ కెమెరాలు ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

## ఉరివేసుకొని గుర్తు తెలియిన వ్యక్తి మృతి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** గుర్తుతెలియిన వ్యక్తి టేకు చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్‌గుల్ సమీపంలో చోటు చేసుకుంది. ఆదిభట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాదర్‌గుల్ సమీపంలో గుర్తు తెలియన వ్యక్తి టేకు చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందినట్లు డయల్ 100కు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చెరుకొని మృతదేహాన్ని స్వాదీనం చేసుకున్నారు. మృతుడు సుమారు 40 నుండి 42 సంవత్సరాలు ఉంటాయని, ఒంటిపై నల్ల చెక్స్ గల ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడు ఆత్మహత్య చేసుకోవడానికి తన చొక్కాని ఉపయోగించినట్లు చెప్పారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని సంబంధికులు ఎవరైన ఉంటే ఆదిభట్ల పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు. కేసు ధర్యాప్తులో ఉంది.

## ఆపదలో ఉన్న వారికి అండగా సిఎం సహాయనిధి

**బిఆర్ఎస్ సీనియర్ భూపాల్ రెడ్డి**

**కేశంపేట డిసెంబర్ 9 ప్రభాతవార్త** ఆపద సమయంలో పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు బుర్రి భూపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి శివకుమార్ ప్రమాదంలో గాయపడ్డాడు. భూపాల్ రెడ్డి ద్వారా విషయం తీసుకున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కుంట నవీన్ రెడ్డి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 17 వేల రూపాయలు మంజూరు చేయించారు. ఈ మేరకు శివకుమార్ కుటుంబ సభ్యులకు సోమవారం చెక్కు ను అందించారు. కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు అంజయ్య యాదవ్, పోలేపోగు శ్రీకాంత్, మీసాల జగన్, నిదురం జంగయ్య, బండ శేఖర్, నిదురం కురుమంతి, నిదురం శేఖర్, నిదురం మల్లేష్, బుర్రి రంగారెడ్డి, నిదురం చెన్నయ్య, రోషయ్య, గోతపురం మల్లేష్, అమ్రేష్ అనుమగాళ్ల బాలయ్య, నిదురం మల్లేష్, నిదురం జంగయ్య, చిపిరి యాదయ్య బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## ఆర్‌ఓబీ పనులు త్వరలో పూర్తి చేయిస్తాం

**మల్లారెడ్డి వ్యాఖ్యలు సరికావు**

**ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనులు త్వరలో పూర్తి చేయించేలా కృషి చేస్తామని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌లు పేర్కొ న్నారు. ఘట్‌కేసర్‌లో ఆర్‌ఓబీ పనులను వారు సోమవారం పరిశీలించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి వంతెన పనులు జరుగుతున్న స్థలం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీగా వెళ్లారు. మల్లారెడ్డి ఎంపీగా, మంత్రిగా అధికారంలో ఉండి వంతెన నిర్మాణం పూర్తి చేయలేకపో యారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆర్‌ఓబీ సమస్యను తప్పుదోవ పట్టించేలా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈవంతెన విషయమై సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు తెలియజేశామని వారు ప్రత్యేక దృష్టి పెట్టి కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారని తెలిపారు. మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చౌకబారు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజేశ్, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డిబ్యూరో, డిసెంబరు 9,ప్రభాతవార్త :** సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఓల్డ్ డిఆర్‌డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎన్నికల నియమావళి ప్రకారం పరిశీలన నిర్వహించాల్సి ఉంటుంది. స్ట్రాంగ్‌రూమ్ సమీపంలోని భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును, సీసీ కెమెరాల పనితీరు, విద్యుత్ సౌకర్యం క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు చేశారు. సీసీ కెమెరాల పనిచేసే విధానాన్ని పరిశీలించి, నిరంతరం పనిచేస్తున్నాయా లేదా, విద్యుత్ సరఫ రా నిరంతరంగా కొనసాగు తుందా అన్నది పరిశీలించి, అవరోధాలేవైనా ఉంటే వెంటనే నివారించాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. విధి నిర్వహణలో వున్న సిబ్బందికి పటిష్టమైన భద్రతా జాగ్రత్తలు పాటించాలం టూ కలెక్టర్ సూచనలు చేశారు. రిజిస్టర్ లను తనిఖీ చేసి, తగిన సంతకాలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరంభద్రంగా ఉంచేందుకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.



# తెలంగాణ దేవత సోనియమ్మ

**ఘనంగా జన్మదిన వేడుకలు**

**కేశంపేట డిసెంబర్ 9 ప్రభాతవార్త** కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలా భిషేకం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ సోనియాగాంధీ త్యాగం మూలంగానే తెలంగాణ రాష్ట్రం కల సహకారమైందని తెలంగాణ ఇచ్చిన దేవత సోనియమ్మని అభివర్ణించారు. షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చెదురువల్లి భాస్కర్ గౌడ్, కరుణాకర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి, రావుల పెంటయ్య ముదిరాజ్, గిరి యాదవ్, దర్శన్, రూప్లా నాయక్, గోపాల్, శ్రీనాథ్, అనసూయమ్మ, బాలాజీ, అమీర్, కోడూరు రాములు, పర్వతాలు, ఇబ్రహీం, లక్ష్మయ్య, పాండు, నరసింహారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్, సురేష్, శ్రీధర్, ఆంజనేయులు, ప్రకాష్ గౌడ్, శేఖర్ ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కొందుర్గులో..**



**కొందుర్గు డిసెంబర్ 9.ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు స్థానిక బస్టాండ్ ఆవరణలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కేక్ కట్ చేశారు. ప్రజలకు పండ్లు పంచారు. తెలంగాణ ను ప్రత్యేక రాష్టంగా ప్రకటించిన దేవత సోనియా గాంధీ అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కృష్ణా రెడ్డి, బాబార్, రాములు గౌడ్, నరేందర్. గవర్ధన్ గౌడ్, వేణుగోపాల్, తీగలపల్లి గోపాల్, భోజగారి నర్సింహా, నరేందర్ గౌడ్, బోయ కృష్ణ, మీరాపురం వెంకటయ్య, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాలుగోన్నారు.

**తలకొండపల్లిల్లో..**



**తలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త** తలకొండపల్లి తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మది నోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో కార్య కర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో సోనియా గాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘు రాము లు, నాయకులు డేవిడ్, భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య, శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అజీమ్, మాజీ ప్రజా ప్రతినిధు లు రమేష్ యాదవ్, . అంబాజీ, శ్రీశైలం, రాములు, నాయకులు బొల్ల యాదగిరి, డిగ్రీ కృష్ణ, సురేష్ , నరేష్, తో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన చెన్నంపల్లి లక్ష్మమ్మ మృతి చెందింది విషయం తెలుసు కున్న బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దిలి. శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 3,000 (మూడువేల రూపాయల) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పెంటయ్య గౌడ్,యాదయ్య,గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు. శ్రీకాంత్ యాదవ్, అభిలాష్ గౌడ్,కృష్ణ,పరంధాములు, రవి,జగన్ పాల్గొన్నారు.

## మూడురోజుల పాటు టీబీ ఉచిత పరీక్షలు

**కొడంగల్ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించబడతయాన్ని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో డ్సీ.రవీంద్ర యాదవ్ తెలిపారు. దీర్ఘకాలికంగా దగ్గు జలుబు,జ్వరం ఉన్నవారు మంగళవారం దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తారు, బుధ వారం కొడంగల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లొ నిర్వహించడం జరుగుతుంది గురువారం బొమ్రాస్ పేట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేసుకో వాలని తెలియజేశారు.

## అంబేద్కర్ అందరివాడు: సురేశ్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగనిర్మాత బిఆర్ అంబేద్కర్ అందరివాడని రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది అంకం సురేశ్‌కుమార్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో 191వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సురేశ్‌యాదవ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు, ఓటు హక్కులను కల్పించారని ఆయన కొనియాడారు. అంబేద్కర్‌ను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకొని మహనీయుల బాటలో పయనించాలని సూచించారు. ఈసందర్భంగా అందరూ రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో మంగు శ్రీనివాస్‌రావు, బండారు రాందాసు, నర్సింగ్‌రావు, ఇరిటం శ్రీనివాస్, సత్యం, రాజేశ్‌కుమార్, కృష్ణగౌడ్, గణేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్గశిర మాసంలో భగవంతుడిని ప్రసన్నం చేసుకునే అవకాశం

**త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ప్రచారం**

**మేడ్చల్, డిసెంబర్ 9. ప్రభాతవార్త :** మార్గశిర మాసంలో భక్తిశ్రద్ధలతో ఉంటే భగవంతుడి అనుగ్రహం తొందరగా లభిస్తుందని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సభ్యులు అన్నారు. మార్గశిర మాసం పురస్కరిం చుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథముల ప్రచారం నిర్వహించారు. మార్గ శిర మాసంలో శిరము అనగా తల అని మార్గం అనగా దారి అని, తల లోనికి దారి అనే విధానం ఉన్నది అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవా లన్నారు. దీపావళి పండుగ అర్థం ప్రకారం గురువు యొక్క జ్ఞానాన్ని పొందిన శిష్యుడు కార్తీక మాసంలో దీపపు వెలుగులాంటి యోగ మార్గంలో ప్రయా ణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసంలో తలలోని ఆత్మ వద్దకు చేరుటకు సులభంగా దారి ఏర్పడుతుందని పలువురు అన్నారు మార్గశిర మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఉండాలని, దైవ భక్తితో గ్రంథ పఠనంతో జ్ఞానంలో ఉండాలని ప్రబోధించారు. దైవ మార్గంలో ప్రయాణించి జీవుడు తాను శూన్య మాసమైన ధనుర్మాసంలో గురువును శరణు వేడి తాను శూన్యంగా మిగిలిపోతే ఉత్తరాయణంలో మోక్షంనకు చేరగలరన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హైదరబాద్ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు గిరి, నర్సింహ చారి, జనార్ధనరావు, కుమార్, అజయ్, హారిక, లక్షి ్మ, నాగమణి, మంజుల, శోభ, రామ, చిత్రభాను, జ్యోత్స్న, వెంకటస్వామి, అంజి, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మండల కేంద్రం

**నవాబుపేట డిసెంబర్ 9,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి గార్డెన్‌లో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సామ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. గురు స్వాముల ప్రత్యేక పూజలతో ఈ కార్యక్రమం కన్నుల పండగగా సాగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను ఆస్వాధించారు. ఈ సందర్భంగా పడిపూజ నిర్వాహకుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ భక్తిభావంతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా పడిపూజలో పాల్గొన్న మాల ధారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

**మేడ్చల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో అయ్యప్ప స్వామి పడి పూజను సోమవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్త మల్లారెడ్డి, గురుస్వామి రాజేశ్వర్, మాధవచారీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం కనులపండుగగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాల నామస్మరణతో పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పడిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో స్వాములు రాములు, శశికుమార్, హన్మంత్‌రెడ్డి, జనార్ధన్, గోపాల్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### టిఎస్‌యూటిఎఫ్ జిల్లా మహాసభలను విజయంతం చేయాలి

**-మండల అధ్యక్షులు గౌరారం గోపాల్**

**బొంరాస్‌పేట,డిసెంబర్ 9ప్రభాతవార్త :** మండల విద్యా వనరుల కేంద్రం(ఎంఆర్‌సీ) బొంరాస్‌పేట్ ఆవరణలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్‌ను మండల విద్యాధికారి ఎన్.హరలాల్ చేతులమీదుగా సోమవారం అవిష్కరించారు.అనంతరం అద్యక్షులు గౌరారం గోపాల్ మాట్లాడుతూ 14 డిసెంబర్ పరిగి పట్టణ కేంద్రంలోని ఏకేఆర్ గార్డెన్‌లో జరిగే 5వ జిల్లా మహాసభలకు విద్యా కమీషన్ మెంబర్ వెంకట్‌రెడ్డి,విద్యావేత్తలు రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు.ఈ మహాసభలలో ఉపాద్యాయ,విద్యారంగ సమస్యలపై చర్చ,ప్రాధమిక విద్యాభాసం బలోపేతంపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఉపద్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా మహాసభల నాయకులు ప్రశాంత్ శివరాజ్,గుంజ వెంటయ్య,నరేందర్‌గౌడ్,ఎఫ్‌డబ్లుఎఫ్ కార్యదర్శి మల్లేష్, మండల ఉపాద్యక్షులు లక్ష్మి,మండల నాయకులు అన్వర్,మహిళామణులు సాహిబా,ఉపాద్యాయులుహరికాంత్ పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి

**పుల్‌కల్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను, సింగూరు ప్రాజెక్టును వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి దామోదర్ పరిశీలించారు. మోడల్ స్కూల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. వంట గదిలో ఉన్న ఆహార సామాగ్రిని అధికారుల తో కలసి మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. నాణ్యమైన భోజనం అందించే విషయంలో తప్పులు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవని బాధ్యులకు మంత్రి హెచ్చరించారు. చలికాలం అయినందున విద్యార్థులకు సరిపడా దుప్పట్లు అందచేయాలని సూచించారు. వసతి గృహం కిటికీలు పగిలినవి ఉంటే వెంటనే బాగు చేయించాలన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు.

**పర్యాటక ప్రాంతంగా సింగూరు...**

సింగూరు ప్రాజెక్టును ఆదివారం మంత్రి దామోదర్ సందర్శించారు. సింగూరును పర్యాటక ప్రాంతంఆ తీర్చిదిద్దుతామని మంత్రి పేర్కొ న్నారు. సింగూరును పర్యాటక ప్రాంతంగా మార్చితే ఈ ప్రాంత ప్రజలకు ఆహ్లాదంతో పాటు పర్యాటకులతో ఉపాధి పొందుతారన్నారు. మంత్రి వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 9, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమాంలో 74 ఫిర్యాదులు అందాయాన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు సమస్యలను అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజరాణి, ఆర్డీఓ రవీందర్‌రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

## నేడు దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**మెదక్ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న దివ్యాంగులకు ప్రతి నెల రెండవ మంగళవారం ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిపై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు దివ్యాంగుల కొరకు ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటపై కట్టుబడి ఉండి వెంటనే ప్రజావాణిపై అధికారులతో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి నెల రెండో మంగళ వారం ప్రజావాణి ఏర్పాటు చేయాలని సంబంధిత గ్రామీణ అభివృద్ధి, జిల్లా స్త్రీ శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేడు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజావాణి ఉంటుందన్నారు. సంబంధిత సంక్షేమ శాఖ అధికారి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి జిల్లా స్త్రీ శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభి వృద్ధి, ఎల్‌డీఎం, ఆర్టీసీ డీఎం, మెప్మా పీడీ సంబంధిత శాఖల అధి కారులు హాజరుకావాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.

### సర్వేకు వచ్చే అధికారులకు సహకరించాలి : మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 9 (ప్రభాతవార్త):** ఇందిరమ్మ గృహాల సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నర్సయ్య కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలోని ఇందిరమ్మ గృహాలు రూ.5 లక్షల సర్వేను వార్డు ఆఫీసర్లకు ఇచ్చిన వివరాల సర్వేను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జకియొద్దీన్, పాలకవర్గ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, ఇంచార్జులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టుచేయడం సిగ్గుచేటు

**మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**సిర్గాపూర్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను అసెంబ్లిలోకి వెళ్లకుండా అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మండిపడ్డారు. సిర్గాపూర్‌లో సోమవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మధ్యతరహా ప్రాజెక్టు నల్లవాగు నీటిని విడుదల చేసే క్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సాగునీరు చివరి ఆయకట్టు వరకు వెళ్తాయా అని ఉన్నతాధికారులను అడిగితెలుసుకున్నారంటే ఎమ్మెల్యేకు ప్రాజెక్టుపై ఎంతమేర అవగాహన ఉందో తెలుస్తోందని విచారం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో నీటి మొత్తం పూర్తిగాఉన్న నీటిని మొత్తం చివరివరకు వదలకుండా 4089 ఎకరాలకు మాత్రమే నీటిని విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. రైతులను మోసం చేసేందుకు ఎమ్మెల్యే రైతుల చెవుల్లో బీడీలు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతన్నలపై ఎమ్మెల్యేకు అభిమానం ఉంటే బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ప్రారంభించేలా ముఖ్యమంత్రిని ఒప్పించాలని హితువు పలికారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిగడుస్తున్నా నియోజకవర్గంలో ఇరిగేషన్‌కు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయించలేదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మిబాయి రవీందర్ నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు ముజామిల్ శ్రీనివాస్‌పాటిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్ మాజీ ఉప సర్పంచ్ సిద్దు, నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలుకా ఉపాధ్యక్షులు మల్గొండ పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన మహనీయురాలు సోనియాగాంధీ



పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**నవాబుపేట డిసెంబర్ 9,ప్రభాతవార్త :** ఉద్యమాలతో అలసిపోయిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని పువ్వుల్లో పెట్టి అప్పగించిన మహనీయురాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. ఆమే పుట్టినరోజు సందర్భంగా సోమవారం మండలకేంద్రంలోని పార్టీకార్యలయంలో కేకుకట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సోనియాగాంధీ సేవలను కొనియాడారు. దేశంకోసం అసువులు బాసిన కుటుంభమని అన్నారు. దేశ ప్రగతికోసం అహర్నిశలు పాటుపడే నిజమైనా దేశభక్తిగల కుటుంబమని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, అధికార ప్రతినిధి సామవెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, నాయకులు రవీ, ఇక్బాల్, సంగమేష్, శివకుమార్, అశోక్, పాల్గొన్నారు.

# ఆటల పోటీలను ప్రారంభించిన ఎంపిడిఓఅనురాధ



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీవో అనురాధ

**నవాబుపేట డిసెంబర్ 9,ప్రభాతవార్త :** సీఎంకప్ 2024 ఈటల పోటీలను సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పోటీల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించాని చేప్పారు. గెలుపు ఓటములు సర్వసాధారణమని అన్నారు. ఆటలు మానషిక ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో సహితం విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని పిలుపునుచ్చారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు విధిగా ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి అబ్దుల్‌హమాన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆయా పాఠశాలల నుండి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు మండల కేంద్రానికీ వచ్చిన విద్యార్థులను తిరిగి వారిని స్వగ్రామాలకు చేరవేయడానికి ఆటోలను ఉపయోగించారు. అయితే ఆటోల్లో కోళ్ళను నింపినట్లు విద్యార్థులను నింపి ప్రమాద కరంగా తరలించం విడ్డూరం. ఈ విషయంలో ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులను క్షేమంగా ఇళ్ళకు పంపించే విధంగా చూడాలని కోరుతున్నారు.

# పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు

### గాయాలతో తప్పిన పెను ప్రమాదం



మేడ్చల్ మండలంలోని బండమాదారం వద్ద పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు, అందులోని దిగిన రోడ్డుపైన ఉన్న చిన్నారులు

**మేడ్చల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ప్రమాదశాత్తు స్కూల్ బస్సు పొలాల్లోకి దూసుకెళ్లగా విద్యార్థులకు చిన్న గాయాలకు కాగా పెను ప్రమాదం తప్పిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని చాణక్య విజన్ స్కూల్ బస్సు సోమవారం సాయంత్రం పాఠశాల ముగిసిన అనంతరం ఆ పాఠశాల విద్యార్థులను ఇంటి వద్ద దింపడానికి వెళుతున్న సమయంలో మండలంలోని బండమాదారం వద్ద ప్రమాదశాత్తు అదుపుతప్పి అది పొలాల్లోకి దూసుకెళ్లింది, ఆ సమయంలో ఆ బస్సులో 20కి పైగా చిన్నారులు ఉండగా కొంతమందికి చిన్న పాటి గీతలు గీసుకోగా ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడి చేరుకుని బస్సులో ఉన్న చిన్నారులను బయటకు దింపి, అనంతరం బస్సును పైకి తీశారు. పెను ప్రమాదం తప్పడంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అక్కడకు చేరుకుని చిన్నారులను చూసి ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి గాయాలు కాకపోయినా విద్యార్థులు తీవ్ర బయబ్రాంతులకు గురయ్యారు. డ్రైవర్ నిర్లక్ష్యం వలనే బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిందని స్థానికులు తెలుపగా, బస్సు స్టీరింగ్ సరిగ్గా లేకపోవడంతో ప్రమాదం జరిగిందని డ్రైవర్ చెబుతున్నాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు.

## కంపెనీ నుండి వస్తున్న కాలుష్య జలాలను అరికట్టాలి



కంపెనీ నుండి వెలువడుతున్న కాలుష్య జలాలను కంపెనీ సీఈవోకు చూస్తున్న గ్రామస్థులు

**షాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ఫ్యాక్టరీ నుండి వస్తున్న కాలుష్య జలాలను అరికట్టాలను చందన్‌వెల్లి గ్రామస్థులు డిమాండ్ చేశారు. షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న కుందన్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న జల కాలుష్యాన్ని అరికట్టాలనని కాంగ్రెస్ నాయకులు చేవెళ్ల స్వామి ఆధ్వర్యంలో గ్రామస్థులు కంపెనీ సీఈవో సుధాకర్‌రావుకు సోమవారం ఫిర్యాదు చేశారు. కంపెనీ నుంచి వెలుబడతున్న కాలుష్యజలాలు గ్రామచెరువులో కలిసిపోతున్నాయన్నారు. దీంతో చెరువులోని చేపలు చనిపోవడంతో పాటు, నీటిని తాగినపశువులుసైతం ఆనారోగ్యానికి గురవుతున్నా యన్నారు. కాలుష్య జలాలను పరిశీలించిన కంపెనీ సీఈవో సుధాకర్‌రావు జలకాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంచెందర్‌రావు, గోపాల్, కిష్టయ్య, నరహరి, వెంకటయ్య, విఠల్‌రెడ్డి, రాజమల్లు సత్తయ్య, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**షాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** స్వామియే శరణం అయ్యప్ప అంటూ కుమ్మరిగూడ గ్రామం మార్మోగింది. షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ పోనమోని కేతనరమేష్‌యాదవ్ గృహంలో గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, కుమార్‌యాదవ్, గురుస్వామి దర్పల్లి రవీందర్‌గౌడ్, స్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడా మైదానాన్ని పరిశీలించిన అధికారులు



క్రీడా మైదనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 09,(ప్రభాతవార్త):** సీఎం కప్ క్రీడల ఏర్పాటు కోసం సోమవారం మండల కేంద్రంలో స్థలాన్ని పరిశీలించారు. సీఎం కప్ క్రీడలలో పాల్గొనే యువత సంబందిత పీఈటి రమేష్ సెల్ నెం: 8096809804ను సంప్రదించాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జగదీశ్వర్, ఎంఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, ప్రధానోపధ్యాయురాలు సునీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు తదితరులు ఉన్నారు.

## షాబాద్ ఎంపిడిఓ అపర్ణ తనిఖీలు



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ ఎంఈవో

**షాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** సీఎం కప్ క్రీడలు మంగళవారం నుండి గురువారం వరకు నిర్వహించనున్నట్లు షాబాద్ ఎంపీడీవో అపర్ణ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. షాబాద్ మండల ఆదర్శ పాఠశాల ఆవరణలోని మైదానంలో మంగళవారం 11గంటలకు క్రీడలు ప్రారంభమవుతాయన్నారు. ఇందులో ఖోఖో, కబడ్డి,అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో మంచి ప్రతిభకనబర్చిన వారికి ప్రోత్సాహకరంగా బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, పీడీ బాబయ్య ఉన్నారు.

## నర్సరీ పనులు వేగవంతం చేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 09,(ప్రభాతవార్త):** గ్రామాలలో చేపడుతున్న నర్సరీ పనులను వేగవంతం చేయాలని టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీని ఆయన పరిశీలించారు. నర్సరీలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ రాషోద్దిన్ తదితరులు ఉన్నారు.

## చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి

**కేంద్ర రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ ఎంపిలు**

**చిన్నకోడూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త :** కొత్తపల్లి మనోహరబాద్ రైల్వే లైన్‌లో భాగంగా సిద్దిపేట నుంచి కొత్తపల్లికి వెళ్లే రైల్వే మార్గంలో ఉన్న చిన్న కోడూరులో రైల్వేస్టేషన్ ఏర్పాటుచేయాలని బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కె.ఆర్.సురేష్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్‌రావు సోమవారం ఢిల్లీలో కేంద్ర రైల్వేమంత్రి అశ్విన్‌వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం సిద్దిపేటవరకు రైలు సేవలు నడుస్తున్నాయని..సిద్దిపేట నుంచి కొత్తపల్లి వైపు ముమ్మరంగా పనులు సాగుతున్నాయని..ఈ నేపథ్యంలో చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచన మేరకు ఎంపిలు వినతి పత్రం అందజేశారు. హరీష్‌రావుకు చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజలు వివరించగా ఆయన స్పందించి ఎంపిలకు విన్నవించడంతో వారు కేంద్ర రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేశారు. చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కేంద్ర రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపిలు తెలిపారు.ఈసందర్భంగా ఎంపిలకు హరీష్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సేకరణకు45 మంది రైతుల అంగీకారం

**దుద్యాల,డిసెంబరు 9, ప్రభాతవార్త:** దుద్యాల్ మండలంలోని హకీంపేట్, పోలేపల్లి, లగచర్ల రెవెన్యూ గ్రామాలలో పారిశ్రామిక కారిడార్ కు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుంది. హకీంపేట్ గ్రామంలో సోమవారం మరో 45 మంది రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించారు. 45 మంది రైతులకు సంబంధించిన 80.23 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలను, అంగీకార పత్రాలను రెవెన్యూ సిబ్బంది సేకరించినట్లు దుద్యాల్ తహసిల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు.

## జిల్లా మహాసభల గోడ పత్రిక విడుదల




గోడ పత్రికను విడుదల చేస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు.

**దుద్యాల్, డిసెంబర్ 9, ప్రభాత వార్త:** దుద్యాల్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యా మహాసభల గోడపత్రికను మండల విద్యాశాఖ అధికారి విజయ రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పరిగి పట్టణంలో జరిగే వికారాబాద్ జిల్లా మహాసభలకు ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ, ఈ మహాసభలకు ముఖ్య వక్తగా విద్యా కమిషన్ మెంబర్ వెంకట్ రెడ్డి పాల్గొంటారని అన్నారు. జిల్లాలో విద్యా రంగ సమస్యలను, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో టిఎస్ యుటిఎఫ్ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో చాలా సమస్యలకు పరిష్కార మార్గం చూపేటట్లు ఈ సభలు మార్గ నిర్దేశం చేయబోతున్నాయని మండల అధ్యక్షులు మల్లప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, మేధావులు పాల్గొని సభ ు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లప్ప,ప్రధాన కార్యదర్శి నరసింహులు మండల ఉపాధ్యాయులు సుధాకరరావు, రాములు, శ్రీనివాసులు, సంపత్ కుమార్,పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులుగా డాక్టర్ దేవిక,డాక్టర్ మహ్మద్

**పూడూరు,డిసెంబర్ 9, భ్రాతవార్త :** పూడూరు,చెన్‌గోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులుగా డాక్టర్ దేవిక,డాక్టర్ మహ్మద్‌లు నియమితులయ్యారు.గతంతో ఈ ఆరోగ్యకేంద్రాల్లో వైద్యులుగా పనిచేసిన డా.సుధాకర్‌రెడ్డి వికారాబాద్ మండలం పరిధిలోని సిద్ధులూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి, డా.అజయ్ చెన్‌గోముల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మన్నెగూడ ఉప ఆరోగ్యకేంద్రానికి బదిలీపై వెళ్లారు.హైద్రాబాద్ బస్తీ దవాఖానల్లో పనిచేస్తున్న డాక్టర్ దేవిక,డాక్టర్ మహ్మద్‌లు ఉన్నత అధికారుల ఆదేశాలమేరకు ఇక్కడికి వచ్చి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని వివరించారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్**



అద్రాస్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ నిధులతో చేపట్టె సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్,పాల్గొన్న పలువురు నాయకులు.

**శామీర్‌పేట, డిసెంబరు 9,** ప్రభాతవార్తఅద్రాస్‌పల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 10లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ తెలిపారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల అభివృద్దికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కోటి రూపాయలు మంజూరు చేసిందని, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ కృషితో మండలానికి స్పెషల్ ఫండ్ మంజూరు అయినట్లు, ఆయనకు ప్రత్యేక దన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 10గ్రామాలకు 10లక్షల రూపాయల చొప్పున మంజూరు ఉండటంతో అద్రాస్‌పల్లి గ్రామంలో 10లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చైర్మన్ నర్సింలు యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయటం హర్షించదగ్గ విషయమని సిసి రోడ్ల నిర్మాణం చేసుకోవటానికి అవకాశం కల్గిందని ఆయన అన్నారు. మూడుచింతలపల్లి మండల మాజీ వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గోనె హనుమంతరెడ్డి, మాజీ సర్పంచు యాదగిరి, నాయకులు బి.నర్సింలు, నాగేశ్,శశిధర్‌రెడ్డి,యూసుప్, పలువురు గ్రామనాయకులు, పాల్గొన్నారు.

### పాలమూరులోఎత్తిపోతల ప్రాజెక్టును ప్రారంభించాలి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 09,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలమురు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రా జెక్టును ప్రారంబించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని తెలంగాణ ఉద్యమ కారుడు రామన్న మాదిన అన్నారు. సోమవారం ఆయన విలెకరులతో మాట్లాడారు. ఉమ్మడి మహాబూబ్‌నగర్ జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి పాలమురు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ప్రారంబించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సునిల్, నర్సింహులు, రాములు, మొగులయ్య, సాయన్న, శ్రీను, మల్లెష్, వెంకటయ్య, రాధకృష్ణ, వెంటమ్మ, యాదమ్మ, బీమమ్మ, సత్యమ్మ, మంగమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలపై దాడి ప్రభుత్వ దాడే : ఎమ్మెల్యే

**నర్సాపూర్, డిసెంబరు 9, ప్రభాతవార్త :** మహిళలపై పోలీసులు దాడి చేయడం ప్రభుత్వం చేసిన దాడియేనని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. ఆశ వర్కర్ల డిమాండ్ల సాధనకు ధర్నా చేస్తుంటే పోలీసులచే దాడి చేయించడం దారుణమన్నారు.

IN THE COURT OF THE IX ADDL.DISTRICT JUDGE: R.R. DISTRICT: AT L.B.NAGAR.
O.S.No. 956 of 2022

Between:
P. Gopal Reddy and others ...Plaintiffs.
And
P. Pratap Reddy and others ...Defendants.

To,
1. Smt. P. Lakshmamma, W/o. Late P. Lakshma Reddy, Aged about 80 Years, Occ: House Wife, R/o. Maddur Village, Shabad Mandal, Ranga Reddy Dist. ...Defendant No.27

Madam/s
Please take notice that the above named plaintiffs filed the above suit against both of you and others for declaration of title and recovery of possession. The above case is posted to 31-12-2024 for your appearance either in person/s or through your Counsels at 10.30 A.M. before the said court. Otherwise the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//

A. ALAVENDER GOUD
K. JAGADEESHWARA CHARY
Advocates
Plot No 59, Syndicate Bank Colony, West Marredpally, Secunderabad-26.
Cell : 9848049216

## రైతులకు నాణ్యమైన సేవలందిస్తాం
### చైర్మన్ యాట గీతనర్సింహ్మా


వరిధాన్యం, తేమశాతం మిషన్లను పరిశీలిస్తున్న చైర్మన్ యాటగీతనర్సింహ్మా

**ఆమనగల్లు, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఆమనగల్లు మార్కెట్‌యార్డును అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతామని మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా అన్నారు. రైతులకు అవరమైన సౌకర్యాల కల్పనకే మొదటి ప్రాధానత్యనిస్తామని, దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆమనగల్లు మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శ వ్యవసాయ మార్కెట్ యార్డుగా తీర్చిదిద్దుతామని ఆమె ఉద్ఘాటించారు. సోమవారం చైర్మన్ యాటగీతనర్సింహ్మా మార్కెట్‌లో రైతులను కలుసుకుని ముచ్చటించారు. యార్డు ఆవరణలో ఆరబోసిన వరిధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రూ. 21వేల కోట్ల రుణమాఫీ చేపట్టి రేవంత్‌సర్కారు చరిత్రలో నిలిచిపోయిందని ఆమె రైతులకు వివరించారు. వరి పంటను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ అందించడం వల్ల రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని కొనియాడారు. సంక్రాంతి తరువాత రైతుభరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం సమయత్తం అవుతుందని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యాటగీతనర్సింహ్మా తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కండెసాయి తదితరులు ఉన్నారు.

## బిజెపి పటిష్టతకు పాటుపడాలి


అధ్యక్షుడు కొడిగాని శ్రీశైలంను సన్మానిస్తున్న నర్సింహ్మా, ఒగ్గు ప్రభాకర్

**ఆమనగల్లు, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పనితీరును క్షేత్రస్థాయికి తీసుకువెళ్ళే బాధ్యత ప్రతికార్యకర్తపై ఉందని కల్వకుర్తి అసెంబ్లీ కోకన్వీనర్ గోరటి నర్సింహ్మా, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఒగ్గు ప్రభాకర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనివ్వడంతోపాటు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలో దేశపురోగతి ఎనలేని విధంగా సాధించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనలో దేశం ప్రపంచ ఖ్యాతి సాధించిందని వారు కొనియాడారు. పోలెపల్లి గ్రామంలోని 193వ బూత్ కమిటీని నూతనంగా ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన కొడిగాని శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నట్లు నర్సింహ్మా, ఒగ్గు ప్రభాకర్ అన్నారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు కొడిగాని శ్రీశైలంను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గండికోట శంకరయ్య, గంగినమోని రామకృష్ణ, కొమ్మగోని వెంకటేశ్‌గౌడ్, వరికుప్పల తిరుపతయ్య, మల్లేశ్, ఒగ్గు వెంకటయ్య, ఓర్సు తిరుమలేశ్, కానుగుల సాయితేజ, శంషాబాద్ బాబు, ఒగ్గు చిన్నలాలయ్య తదితరులు ఉన్నారు.

## గణితం టాలెంట్ పరీక్షలు

**ఆమనగల్లు, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం మండల స్థాయి గణితం టాలెంట్ పరీక్షలను నిర్వహించారు. మండల ఇంచార్జీ ఎంఈఓ పాండు పరీక్ష తీరును పర్యవేక్షించారు. అంతకు ముందు ఉపాధ్యాయులతో కలిసి ప్రశ్నపత్రం విడుదల చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీ పరీక్షలో తమ ప్రతిభను పదును పెట్టారు. కాగా ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమం జి. శ్రీవల్లి( బాలికల ఉన్నత పాఠశాల) ద్వితీయం ఎస్. దేవదాస్ (బాలుర ఉన్నత పాఠశాల) తెలుగు మీడియంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన డి.పూజ ప్రథమం, బీ. రోజ ద్వితీయం, ఎం నీలావతి తృతీయంలు నిలిచారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈసంధర్భంగా ఎంఈఓ పాండు మాట్లాడుతూ పోటీ పరీక్షలు విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి దోహదపడుతుందన్నారు. పోటీ పరీక్షలలో పాల్గొనడం మూలంగా భవిష్యత్తులో ఎంతో మేలు చేకూరుతుందని ఆయన ఉదహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దూసకంటి శ్రీధర్, రామస్వామి, కసిరెడ్డి అశోక్‌రెడ్డి, నాగసుందరి, కనకదుర్గ, సుజాత, వెంకటనారాయణ, మాధవి, సుజాత, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## జంతు కుటుంబ నియంత్రణ భవనం ప్రారంభం


నారపల్లిలో జంతు కుటుంబ నియంత్రణ భవనాన్ని ప్రారంభోత్సవం చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 9, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో 47 లక్షల నిధులతో నిర్మించిన జంతు కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని సోమవారం చైర్మన్ బి. కొండల్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వీధి కుక్కల నివారణకు జంతు కుటుంబ నియంత్రణ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు 15 లక్షలు, మున్సిపల్ సాధారణ నిధులు 32 లక్షలు వెచ్చించి ఈ భవంతిని నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, ఇస్మాయిల్ ఖాన్‌గూడ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, నాయకులు సామల బుచ్చిరెడ్డి, బాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, వెటర్నరీ డాక్టర్ సుష్మా తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారిగా ప్రసన్నలక్ష్మి

**వికారాబాద్ రూరల్, డిసెంబరు9**, ప్రభాతవార్త: రైతులకు వ్యవసాయంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వికారాబాద్ మండల నూతన వ్యవసాయ అధికారి ప్రసన్నలక్ష్మి తెలిపారు. సోమవారం వికారాబాద్ మండల వ్యవసాయాధికారిగా ప్రసన్న లక్ష్మి మండల వ్యవసాయ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. వికారాబాద్‌లో విధులు నిర్వహించే జ్యోతి నవాబ్ పేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండల నూతన వ్యవసాయాధికారి ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ, మండల రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు చెరవేస్తామని, అందులో సందేహాలు ఉన్న నివృత్తి చేస్తామన్నారు. రైతులను మోసం చేసే దళారులను సహించేది లేదన్నారు. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని, రైతులకు మేలు చేస్తామని ఆమె చెప్పారు.


జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎలికట్ట కాంగ్రెస్ నాయకులు


తెలుగుతల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అధ్యక్షులు మన్ సింగ్, నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్


సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటున్న నాయకులు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**షాద్‌నగర్, డిసెంబరు 9 (ప్రభాతవార్త) :** తెలంగాణ ప్రదాత, అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో గ్రామ అధ్యక్షుడు బద్దుల మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, అంబా భవానీ మాత దేవాలయ కమిటీ చైర్మన్, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థాయి ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో ..**

**షాద్‌నగర్, డిసెంబరు 9 (ప్రభాతవార్త) :** కోట్లాది మంది తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నాయకురాలు సోనియమ్మ అని, ఆమె తెలంగాణకు తల్లి లాంటిదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య నేతృత్వంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఏళ్ల తరబడి సుధీర్ఘంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు జరిగితే చివరకు సోనియాగాంధీ ధైర్యంతో పార్లమెంటు తలుపులను మూసి తెలంగాణ ఇచ్చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించి ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని తెలంగాణను పాలించడానికి దశా దిశా నిర్దేశం చేసిన మహానీయురాలు సోనియాగాంధీ అని కొనియాడారు. తెలంగాణకు కష్టం వచ్చినా, నష్టం వచ్చినా కాంగ్రెస్ అండగా ఉంటుందని సోనియా ఓ తల్లిలా భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ బిడ్డలకు సోనియానే తల్లి అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జడ్పీటీసీ పి. వెంకట్‌రాంరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, రఘు, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, దంగు శ్రీనివాస్ యాదవ్, కృష్ణారెడ్డి, అగ్గనూరు బస్వం, మురళీ మోహన్, తుపాకుల శేఖర్, ముబారక్, సయ్యద్, సుధీర్, కొత్తపేట ఉస్మాన్, బచ్చని నరేష్, ప్రవీణ్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్‌లో**

**కడ్తాల్, నవంబర్ 9, ప్రభాత వార్త:** కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన మన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి పుట్టిన రోజును పురస్కరించుకుని స్వరాష్ట్ర ప్రకటనలో తెలంగాణలో జరిగిన చరిత్రాత్మక రోజున కేక్ కట్ చేసి శ్రీమతి సానియా గాంధీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచడం జరిగింది. అనంతరం డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు మాట్లాడుతు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుని పణంగా పెట్టిన గొప్ప వ్యక్తి అని, అణువణువునా భారతీయతను నింపుకొని ఈ దేశ శ్రేయస్సు కోసం మీరు చేసిన త్యాగాలు, కృషి అద్భుతం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తెలంగాణ ప్రజలు ఆమె రుణం తీర్చుకున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలోడిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మ నాయక్, సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, సీనియర్ నాయకులు బ్రహ్మాచారి, సత్యం యాదవ్, జాంగిర్ అలీ, లక్ష్మణ్ నాయక్, జవహర్ లాల్, ఇక్బాల్ పాషా, అజ్గర్ అలీ, సత్యం, మంకీ శ్రీను, మహేష్, హీరా సింగ్, శేఖర్, జంగయ్య, సత్తయ్య, కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోస్ రవి, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ బాబా, మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కరోళ్ళ రమేష్, విజయ్ రాథోడ్, మణికిరణ్, భరత్ యాదవ్, తులసి రామ్, డైరెక్టర్ చందు, రమేష్, సాయి, శ్రీశైలం, కుమార్, మహేష్, సేవ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్‌లో....**

**షాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నయ్య, నర్సింహులు అన్నారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా షాబాద్‌లో పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవీందర్, మాజీ సర్పంచులు సత్యనారాయణ, యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు అక్తర్‌పాష, అస్మత్‌పాష, వెంకట్‌రెడ్డి, బుచ్చయ్య, సత్యనారాయణ, రామస్వామి, సాజిద్, యాదయ్య తదితరులు ఉన్నారు.

**ధారూరులో**

**ధారూరు,డిసెంబర్ 09, ప్రభాతవార్త:** సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమా ులతో పెద్దఎత్తున కేక్ కట్ చేశారు. సందర్భంగా ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,వైస్ అశోక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ హ ుమంత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి రాములు, కాంగ్రెస్ నాయకులు బాబా ఖాన్, ఏఎంసి డైరెక్టర్లు యువజన నాయకులు, పాల్గొన్నారు.

## కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టండి : శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, డిసెంబరు9, ప్రభాతవార్త:** పార్టీ సిద్ధాంతాలకు లోబడి నాయకత్వ లక్షణాలను బలోపేతం చేసుకూంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా యువజన కాంగ్రేస్ బలోపేతంకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా, జిల్లా నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తెలగమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్యలతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ యువజన కాంగ్రేస్ తాలూకా అధ్యక్షునిగా ఎన్నికైన దళపతి, ఆమనగల్లు మండల అధ్యక్షునిగా ఎన్నికైన వస్పుల శ్రీకాంత్‌కు సోమవారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంధర్భంగా ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు యువజన కాంగ్రేస్ కృషి చేయాలన్నారు. అలాగే విపక్షాలు చేస్తున్న రాద్ధాంతాలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు పార్టీ శ్రేణులు సన్నదంగా ఉండాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు అమలు చేస్తున్న పథకాలను అర్హులకు చేర్చాలని, మారుమూల గ్రామాలకు కాంగ్రేస్ ఏడాది పాలన విజయాలను చేర్చవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

బిఆర్‌ఎస్ నుండి కాంగ్రేస్‌లోకి....

బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు ఆదివారం అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన సామేల్‌తోపాటు మరికొంతమంది గులాభీపార్టీని వీడి తిరిగి హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు జగన్ తెలిపారు. ఈసందర్భంగా టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు ఏడాది పాలన పట్ల ఆకర్షితులైనందునే


యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు దళపతిని సన్మానిస్తున్న ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

కాంగ్రేస్ పార్టీలోకి వస్తున్నారని, త్వరలోనే ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కాంగ్రేస్ పార్టీలోకి రానున్నట్లు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు అండేకర్ రాజశేఖర్,దావధనంజయ్య, అలీమ్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,కరీమ్, రహీమ్, కాలే మల్లయ్య, కండెసాయి, కృష్ణనాయక్, వాటర్‌బాబా, బాబా, నాజర్, గాజుల సురేష్, విజయ్, పర్వతాలు, గోల్డురాము, పులికంటి మైసయ్య, సామేల్ తదితరులు ఉన్నారు

## పార్కుస్థలాల ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ హైడ్రాకు ప్రజాప్రతినిధుల ఫిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 9**, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్‌లోని పలు వార్డుల్లో ప్రభుత్వ స్థలాలు అక్రమణ, అనుమతులు లేని నిర్మాణాలు, నాలాల అక్రమణలు జోరుగా సాగుతున్నాయని వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌తో పాటు హైడ్రా సంస్థకు సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మూడో వార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ వేర్వేరుగా ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 27లో రాంకీ సంస్థ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా నాలాను సైతం పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టిందని తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని యంనంపేట్‌లోని సర్వేనెంబరు 92,93,94,95,123 పార్టు,124 పార్టు భూముల్లో హెచ్‌ఎండీఏ వెంచర్ పేరుతో బడా రీయల్ వ్యాపారులు ఆయా సంస్థల అధికారులతో కుమ్మకై అక్రమ మార్గంలో వెంచర్ ఏర్పాటు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నెంబరు 123, 124 పార్టు భూములలో గల బొంతకుంట వాగు నాలాను పూర్తిగా కబ్జాచేసి దానిపై 40 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేసి వెంచర్‌కు ప్రధాన రోడ్డుగా చూపించారు. నాలా కబ్జా అయిన ఇటు మున్సిపల్, అటు ఇరిగేషన్ అధికారులు సదరు రీయల్ వ్యాపారస్తులతో కుమ్మక్కుఅయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. యంనంపేట్ సర్వేనెంబరు 90లో ఓ బడా రీయల్ వ్యాపారి పార్కు స్థలం కబ్జా చేసి రోడ్డు నిర్మించారని తెలిపారు. ఇదే సర్వేనెంబరులో అక్రమంగా సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నా అధికారుల్లో స్పందన లేదని వెంటనే అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌తో పాటు హైడ్రా సంస్థకు ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ తెలిపారు.

## ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తేనే భవిష్యత్

**మొయినాబాద్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి,మొయినాబాద్, 9, ప్రభాతవార్త :** యువనంలో ఉన్నప్పుడు ప్రత్యేక్ష రాజకీయాల్లో ఉండటం భవిషత్‌లో రాజకీయంగా ఇంకా ఉన్నతంగా ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని, మొయినాబాద్ సిఐ పవన్‌కుమార్ రెడ్డి అన్నారు, సోమవారం మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన నిర్దుల విఘ్నేష్‌రెడ్డి నూతనంగా మొయినాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్బంగా మర్యాదపూర్వకంగా సిఐ పవన్‌కుమార్ రెడ్డి, ముజఫర్ ఆలీ ని కలిసి శాలువాత సన్మాణించడం జరిగింది, సిఐ విఘ్నేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతు యువత ప్రత్యేక్ష రాజకీయాల్లో ఉండడం ఎంతో భవిషత్ ఉంటుందని, యువత రాజకీయాల్లోకి రావడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు,

రాజకీయాల్లో ఎదుగాలనే యువకుడు ఎలాంటి దురాశాలకు, దురలవాట్లకు, సంఘవిద్రోహంగా ఉండకుండా, సమాజానికి, సామాన్య ప్రజలకు మంచి చేయడానికి తన్ను తాను మర్చుకొని ఈ సమాజాన్ని మర్చాలని చూస్తారని, నిస్వార్ధంగా ప్రజలకు వారి సేవలను అందిస్తారన్నారు, దేశ భవిషత్ యువత చేతుల్లోనే ఉందని, దేశ దశ, దిశ మార్చలంటే యువతతోనే సాధ్యమయితుందన్నారు,

యువకులుగా ఉన్నపుడే ఒక లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకొని దానిని చేరేంత వరకుప్రణాళిక బద్దంగా ముందుకు వెలితే, అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు, యవనంలో రాజకీయా ల్లోకి రావడం మంచి శుభపరిమాన్నారు, విఘ్నేష్ యవనంలో రాజాకీయాలోక్కివచ్చి మండల యూత్ అధ్యక్షునిగా ఎన్నికైనందుకు ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యాక్రమంలోనిర్దుల మహేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి పాల్గోన్నారు,

## ద్విచక్రవాహనం టిప్పర్‌లారీ ఢీ
### గాయాలతో ఆసుపత్రిలో చికిత్స

**మొయినాబాద్, డిసెంబర్ 9, ప్రభాతవవార్త:** ద్విచక్రవాహనాన్ని, డెంజర్, ర్యాష్ డ్రైవింగ్‌తో టిప్పర్‌లారీ ద్విచక్రవాహనం పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో ఆ వ్యక్తికి తీవ్ర రక్తగాయాలు అయిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దమంగళారం గ్రామానికి చెందిన పొన్న లక్ష్మయ్య, ఇచ్చిన పిర్యాదు తేది 8,12,2024 ఆదివారం సుమారు మధహానం 2 గంటల సమయంలో అతని కుమారుడు పొన్న వెంకటేష్ (45) హైద్రాబాద్‌కు తన బైక్ పై పాలు అమ్మి తిరిగి వస్తుండగా అజీజ్‌నగర్ చౌరస్తాలో టిప్పర్‌లారీ డ్రైవర్ అజాగ్రతగా అతివేగంతో టిప్పర్‌ను నడుపుతూ వెంకటేష్ బైక్‌ను టక్కర్ ఇచ్చాడు, వెంకటేష్‌కు కుడికాలుకు తీవ్ర రక్తగాయాలయాయి, వెంకటేష్‌ను వెంటనే నగరంలోని ప్రీమియర్ ఆసుపత్రికి తరలిచంచి చికిత్సచేయిస్తున్నారు, తన కొడుకుకు టక్కర్ ఇచ్చిన వ్యక్తి పై చట్టరిత్య చర్యలు తీసుకొవాలని పిర్యాదుచేశారు, ఇట్టి విషయం పై పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

## విద్యార్థులకు ప్రతిభ పరీక్ష


విద్యార్థులకు పరీక్ష పత్రాలను అందజేస్తున్న ఉపాధ్యాయులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబరు 9,(ప్రభాతవార్త):** మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులకు గణిత బోధనపై ప్రతిభ పరీక్షలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. తెలంగాణ గణిత ఫోరం ఆద్వర్యంలో పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా బాధ్యులు నర్సింహులు తెలిపారు. ఇందులో పెద్ద ఎల్కిచర్ల పాఠశాలకు చెందదిన శివప్రసాద్ మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. చౌదరిగూడ పాఠశాలకు చెందిన శ్రీనాథ్ రెండవ స్థానం, అనువర్ధన్‌రెడ్డి మూడవ స్థానంలోనిలిచినట్లుపెర్కోన్నారు. ఈకార్యక్రమంలోఎంఈఓకిరణ కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సునీత, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి రాఘసుధ, విష్ణు, వాణి, రజని, వేణు, సురేష్ పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి సిఎం కప్ ప్రారంభం..

**యాచారం,డిసెంబర్ 9, ప్రభాతవార్త..** మండల స్థాయి సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం కప్ క్రీడల నిర్వాహకులు మండల ఇన్చార్జ్ పీడీ మల్లేష్ తెలిపారు. సోమవారం ప్రకటన తెలుపుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలు నేడు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. మండల స్థాయి మూడు రోజుల ఆటల పోటీల నిర్వహణలో భాగంగా 10 మంగళవారం వాలీబాల్,11 బుధవారం కబడ్డీ, గురువారం ఖోఖో టీములు విచ్చేసి సమయ నికి టోర్నమెంట్ నిర్వహించబడుతుందన్నారు. ఆయా గ్రామాల ఇన్చార్జిలో పిఈటి పీడీలు ఉదయం 9:30 గంటల లోపు యాచారం ఉన్నత పాఠశాల చేరుకోవాలని కోరారు. పాల్గొనే వారందరూ సమయపాలన పాటించాలని సూచన చేశారు.

**దుద్యాల్ లో ఘనంగా సదర్ ఉత్సవాలు**

**దుద్యాల,డిసెంబరు 9, ప్రభాతవా**ర్త: దుద్యాల్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో గొల్లగేరి నుండి ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతులను ఊరేగింపు చేపట్టారు. డిజే సౌండ్స్ తో యాదవుల ఖ్యాతిని తెలిపే పాటలతో, తీన్మార్ డాన్సులతో ఊరేగింపు నిర్వహించారు. దున్నపోతులతో యువకులు కుస్తీ పడటం ఎంతగానో ఆకర్షించింది. యాదవుల ఒకే ఒక ఉత్సవంగా సదర్ ను నిర్వహిస్తారు. సదర్ ను దున్నపోతుల పండుగ అని కూడా పిలుస్తారు. సదర్ పండుగను తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అధికారికంగా నిర్వహించడం జరిగింది. యాదవుల ఐక్యతకు సదర్ ఉత్సవాలు ప్రతికగా నిలుస్తాయి.

## కనీస సౌకర్యాలు కొరవడిన మర్పల్లి సంత


మర్పల్లి కూరగాయల సంత

**మర్పల్లి డిసెంబరు9 ప్రభాతవార్త :** ప్రతి మంగళవారం నాడు జరిగే మర్పల్లి సంతలో కనీసం సౌకర్యాలు కొరవడంతో ఇతర గ్రామాల నుంచి వచ్చినప్రజలువ్యాపారవేత్తలుపలుఇబ్బందులకుగురవుతున్నారు. కూర గాయల సంతబస్‌స్టాండ్ ఆవరణంలో నిర్వహించడంతో అక్కడ చినుకు పడితే చిత్తడిఅవుతుంది. వానైనఎండైనసంత అక్కడే నిర్వహించడంతతో కూర గాయలు అమ్మేవారు, కొనేవారు. పలుఇబ్బందులకు గురవు తున్నారు. కనీసం మూత్రశాలలు మరుగుదోడ్లు మంచి నీరు వంటి సౌకర్యా లు కూడా అసలే కొరవడంతో మహిళలు పలు ఇచ్బందులకు గురవు తున్నారు. కూరగాయల సంతకు షెడ్డు ఏర్పాటు చేసి కనీసం సౌకర్యాలు కల్పించాలని పలువురు కొరుతున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఆదిభట్లడిసెంబరు 9 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తిఆత్మహత్య: ఒకగుర్తు తెలి యని వ్యక్తి ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదిభట్ల పోలీస్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాలు ప్రకా రం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్గుల్ ప్రాంతంలో ఈరోజుసుమారు 1.40 నిమి షాలకు దాదాపు 40 నుండి 42 సంవత్సరాల గల పురుషుడు ఒక టేకు చెట్టుకు ఉరి వేసుకుని



ఆత్మహత్య చేసుకున్నట్లు 100కు డయల్ వచ్చింది. మరణించిన వ్యక్తి ఒక రోజు క్రితం చనిపోయినట్లు అంచనా వేశారు. మరణించిన వ్యక్తి నల్ల చొక్కా పాయింట్ ధరించాడు మరియు అతని చొక్కానే తాడుగా ఉపయోగించి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఉస్మానియాకి తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఈ మృతి పై కేసు నమోదు చేసి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.